క్లుప్తంగా

ఎమ్మెల్యే ఎలీజాను కలిసిన కఠారి



ఎమ్మెల్యే వీఆర్ ఎలీజాను మర్యాదపూర్వకంగా కలుసుకున్న కఠారి సీతారాంబాబు

జంగారెడ్డిగూడెం: ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ వింగ్ జిల్లా కార్యదర్శిగా కఠారి సీతారాం బాబు నియమితులయ్యారు. పేరంపేటకు చెందిన ఆయన గ్రామీణ వైద్యుడు, ఆర్ఎంపీడబ్ల్యూ మండల అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీఆర్ ఎలీజాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి మరిన్ని పదవులు అధిరోహించాలని సూచించారు. తనకు బాధ్యతలు అప్పగించిన ఆళ్లనాని, ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, ఎంపీ కోటగిరి శ్రీధర్, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతిలకు సీతారాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ శ్రీధర్‌ను కలిసిన మోహన్



ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొఠారి మోహన్

లింగపాలెం: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొఠారి మోహన్ గురువారం ఏలూరులో ఎంపీ కోటగిరి శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తనకు మండల అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైఎస్సార్ సీపీ నాయకులు కోటగిరి హరీష్, బేతిన మధు తదితరులు ఉన్నారు.

మానవత ఆర్థిక సహాయం

కొయ్యలగూడెం: రాజవరం గ్రామంలో మురుడ్ల రాము అనే యువకునికి మానవత సంస్థ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల మోటార్ సైకిల్ యాక్సిడెంట్‌లో కాలు కోల్పోయిన అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం కొయ్యలగూడెం మండల మానవత శాఖ ఆధ్వర్యంలో రూ.5 వేలు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా విష్ణు రూ.వెయ్యి, వంకదారి సర్వేశ్వరరావు రూ.500 ఇచ్చారు. మానవత సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు రాజవరం విద్యార్థులు



యర్రగొల్ల సుష్మ



శెట్టిపల్లి యశస్విని

కొయ్యలగూడెం: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు రాజవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఇద్దరు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు బి.రామారావు పేర్కొన్నారు. సెప్టెంబర్ 19న జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని యర్రగొల్ల సుష్మ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు అర్హత సాధించిందన్నారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని శెట్టిపల్లి యశస్విని వాలీబాల్ ఎస్‌కేఎస్‌డీ అండర్-19 బాలికల విభాగంలో సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు జె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విజయవాడకు చెందిన పీవీ శివమ్మ సిస్టర్స్ గురువారం రూ.1,00,050 విరాళంగా అందజేశారు. ముందుగా దాతలు తమ కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం విరాళాన్ని నిత్యాన్నదాన కార్యాలయంలో జమచేశారు. దాత కుటుంబానికి ఆలయ సూపరింటెండెంట్ రాజు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

ఎమ్మెల్యే ఎలీజా పరామర్శ

కామవరపుకోట: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తడికలపూడి గ్రామానికి చెందిన గవిరెడ్డి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే ఎలీజా పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైఎస్సార్ సీపీ పటిష్టతకు వెంకటేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిదని, ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ నానాది సాగర్, సచివాలయ కన్వీనర్ వెర్రి శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మెరుగైన వైద్యం.. ప్రభుత్వ ధ్యేయం



ద్వారకాతిరుమల: గుణ్ణంపల్లిలో రోగికి వైద్య పరీక్షలు చేయిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



చింతలపూడి: శివపురంలో నిర్వహించిన వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ డా బి.రాంబాబు నాయక్



లింగపాలెం: మఠంగూడెం వైద్యశిబిరంలో మందులు, కిట్లు అందజేస్తున్న దృశ్యం



జంగారెడ్డిగూడెం రూరల్: టెక్కినవారిగూడెంలో న్యూట్రిషన్ స్టాల్‌ను సందర్శించిన ప్రజాప్రతినిధులు

ద్వారకాతిరుమల: జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని గుణ్ణంపల్లిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు అందుతున్న సేవలపై మండల వైద్యాధికారి డాక్టర్ బాలు ప్రకాష్‌ను ఆరా తీశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో సమూల మార్పులు చేసి, ఖరీదైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రజారోగ్యానికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, గ్రామ సర్పంచ్ తానిగడప సుజాత, ఎంపీటీసీ మనెల్లి మణి, డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముల్లంగి నీలకంఠరెడ్డి, బాలం వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్‌పర్సన్‌లు ముల్లంగి వెంకట రామిరెడ్డి, గుర్రాల లక్ష్మణ్, బొండాడ వెంకన్నబాబు, బొట్టా దుర్గేష్, మండల సచివాలయాల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, తహసీల్దార్ పి.సతీష్, ఎంపీడీవో తిరుపతిరావు తదితరులున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరం లాంటిదని, ఈ వైద్యసేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్ కోరారు. శివపురం గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడారు. శిబిరంలో నిపుణులైన వైద్యులతో పాటు పీహెచ్‌సీ వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ నరుకుళ్ళ హరిణి, వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్ రవీంద్ర, తహసీల్దార్ కృష్ణ జ్యోతి, ఎంపీడీఓ మురళీకృష్ణ, సచివాలయ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

టెక్కినవారిగూడెంలో...

జంగారెడ్డిగూడెం రూరల్: టెక్కినవారిగూడెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య సేవలందించారు. న్యూట్రిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవించాలన్నారు. సర్పంచ్ గురజాల ధర్మావతి. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ తానిగడప నిర్మల కుమారి, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, ఎంపీడీవో కె.విజయ్ ప్రసాద్, సీడీపీవో బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

గంగన్నగూడెంలో...

కొయ్యలగూడెం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని యర్రంపేట పంచాయతీ గంగన్నగూడెం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో 226 మంది వైద్యసేవలు పొందగా వీరిలో 16 మందికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఉన్నత వైద్య కేంద్రాలకు సిఫార్సు చేసినట్లు డాక్టర్ ఎస్తేరు రాణి తెలిపారు. వైద్యాధికారులు సత్యనారాయణ, తస్లీమా, శివకుమారి, సాగర్, కంటి వైద్య నిపుణులు బి.కిషోర్ సేవలను అందించారు. దిప్పకాయలపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శుక్రవారం నిర్వహించనున్నారు.

వింజరంలో...

కుకునూరు: వింజరం సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఇద్దరు ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యులతోపాటు మరో ఇద్దరు వైద్య నిపుణులు హాజరై రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, హెచ్‌బీ, ఆర్‌డీఎస్, మూత్ర, డెంగీ, మలేరియా, ఉమ్మి వంటి 7 రకాల పరీక్షలు నిర్వహించారు. రోగులకు 112 రకాల మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహారాజు, వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, సర్పంచ్ బాలరాజు, ఎంపీడీఓ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసమే..

లింగపాలెం ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వైస్ ఎంపీపీ మట్టా సురేష్ అన్నారు. మఠంగూడెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ పి ప్రసాద్, ఎంపీటీసీ మండలపు జమునారాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎం సాయిబాబు, మండల వైఎస్సార్ సీపీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లేళ్లగూడెంలో...

పోలవరం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి కోరారు. జిల్లేళ్లగూడెం గ్రామ పంచాయతీలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ కోటం గంగాదేవి, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ, ఎంపీటీసీ మిడియం సింగరాజు, తహసీల్దార్ బి.సుమతి, మండల పరిషత్ ఏవో సీహెచ్ శ్రీనివాసబాబు, వైద్యాధికారులు టి.సాయి సునందదేవి, కె.మురళీధర్, పి.రేణుక, సీహెచ్‌తేజ, పంచాయతీ కార్యదర్శి పి.అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటం బాబూరావు, సచివాలయ సిబ్బంది, వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం

కామవరపుకోట: ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దకే వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలో ఆడమిల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. రోగులకు వైద్య సిబ్బందితో కలిసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజు, మండల వైద్యాధికారి డాక్టర్ సునీల్ వర్మ, ఎంపీటీసీ సాయిబాబు, ఉప సర్పంచ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అప్పలరాజుగూడెంలో...

టి.నరసాపురం: అప్పలరాజుగూడెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జేవీ సుబ్బారావుతో పాటు ఎంపీడీవో మంగాకుమారి, ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ జల్లా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



బుట్టాయగూడెం: జైనవారిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: నాణ్యమైన వైద్య సేవలు ప్రతిఒక్కరికీ అందాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని జైనవారిగూడెంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బాలరాజు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నాలుగు ఏళ్లుగా సంక్షేమ పథకాలు గడపగడపకూ అర్హులందరికీ అందేలా కృషి చేశారని తెలిపారు. ఎటువంటి అవినీతి, సిఫార్సులు లేకుండా అర్హులకు వలంటీర్ల ద్వారా నేరుగా పథకాల లబ్ధి అందజేశారని, అలాగే నాణ్యమైన వైద్యాన్ని కూడా పేదలకు అందించాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ముందస్తుగా జబ్బులను గుర్తించి వాటిని నిర్మూలించాలనే లక్ష్యంతోఈ కార్యక్రమాన్ని చేపట్టారని, ప్రజలు వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని బాలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ తాటి సీత, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్‌బాజీ, సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, కుంజా వెంకటేశ్వరరావు, ఉయికే బొజ్జి, మాల్చి వెంకన్న బాబు, ఏనుగుల శ్రీను, కొవ్వాసి రాంబాబు, అందుగుల శేషారత్నం, తుష్టి ముత్యాలరావు, తుష్టి బొజ్జి, తాటి రాముడు, తెల్లం దుర్గారావు, తాటి రామలక్ష్మి, కణితి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి మండలంలో...

జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెంలో గురువారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యసేవలు అందిస్తారన్నారు. జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, సొసైటీ అధ్యక్షుడు గంటసాల గాంధీ, మండల కన్వీనర్ చందా ప్రసాద్, ఎంపీటీసీలు సున్నం సురేష్, మొడియం వెంకటలక్ష్మి, సర్పంచ్ కుంజా పార్వతి, పార్టీ నాయకులు వనమా రామకృష్ణ, బూరుగు ప్రేమ్‌కుమార్, కక్కిరాల రాజు తదితరులు పాల్గొన్నారు.



కుక్కునూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



టి.నరసాపురం: అప్పలరాజుగూడెంలో ఆరోగ్య సురక్ష ప్రారంభ సభ నిర్వహిస్తున్న దృశ్యం



కామవరపుకోట: ఆడమిల్లి వైద్యశిబిరంలో మందులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



పోలవరం రూరల్: జిల్లేళ్లగూడెం వైద్యశిబిరంలో మందులు అందజేస్తున్న దృశ్యం



కొయ్యలగూడెం: గంగన్నగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

వైఎస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత



కొమ్ముగూడెంలో వైఎస్సార్ బీమా సొమ్మును అందజేస్తున్న ఎంపీపీ, సర్పంచ్

బుట్టాయగూడెం: మండలంలోని కొమ్ముగూడెంలో ఇటీవల సహజ మరణం పొందిన గోపయ్య కుటుంబ సభ్యులకు గురువారం వైఎస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10 వేల సొమ్మును ఎంపీపీ కారం శాంతి, సర్పంచ్ మడకం రామలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలు, అసంఘటిత కార్మికుల కోసం వైఎస్సార్ బీమా అమలు చేస్తున్నారని, కుటుంబ పెద్ద సహజమరణం పొందినా, ప్రమాదవశాత్తూ మరణించినా ఈ బీమా పరిహారం అందుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల నివారణకు సంపూర్ణ పోషణ



జైనవారిగూడెంలో పోషకాహార ప్రదర్శన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: ఆరోగ్యవంతమైన భావితరాల కోసం వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా మండలంలోని జైనవారిగూడెంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఈ పథకాల ద్వారా పౌష్టికాహారం అందించే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని సుమారు 77 గిరిజన మండలాల్లో అమలు చేస్తూ మాతాశిశు మరణాల నివారణకు ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని గిరిజన ప్రాంతంలోని మహిళలు, గర్భిణులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన కోరారు.

సచివాలయ భవనం ప్రారంభం

సచివాలయ వ్యవస్థ ద్వారా అన్నిరకాల సేవలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జైనవారిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అనానరు. రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు అన్ని రకాల సేవలు అందుతున్నాయని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ తాటి సీత, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్‌బాజీ, సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, కుంజా వెంకటేశ్వరరావు, ఉయికే బొజ్జి, మాల్చి వెంకన్న బాబు, ఏనుగుల శ్రీను, కొవ్వాసి రాంబాబు, అందుగుల శేషారత్నం, తుష్టి ముత్యాలరావు, తుష్టి బొజ్జి, తాటి రాముడు, తెల్లం దుర్గారావు, తాటి రామలక్ష్మి, కణితి దుర్గారావు, తహసీల్దార్ ఎస్ఎస్. శాంతి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ డీఈ జొనాతన్, ఈఓపీఆర్‌డీ ఎం.శ్రీహరి, సీడీపీఓ ఈ. తులసి, సూపర్‌వైజర్ కంగాల ఝాన్సీ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూరక్షతో రైతులకు మేలు



లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు అందజేస్తున్న దృశ్యం

కామవరపుకోట: భూమి కలిగిన రైతులకు మేలు చేసేందుకే జగనన్న భూహక్కు భూ రక్ష పథకం అని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. మండలంలో కేఎస్ రామవరం గ్రామంలో గురువారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ద్వారా మొదటి విడతలో 353 మంది అర్హత కలిగిన, లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలను ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకం ద్వారా రాష్ట్రమంతా రీసర్వే చేయించి భూమి కలిగిన ప్రతి రైతు భూమి, ఏ విధమైన కబ్జాలకు తావు లేకుండా, సరిహద్దులలో, సర్వే రాళ్లను ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరికి శాశ్వత భూ హక్కు కల్పించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశ్యం అని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పరింపూడిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



పరింపూడి ఎస్టీ ఏరియాలో సీసీ రోడ్ల పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కొయ్యలగూడెం: పరింపూడి పంచాయతీ పరిధిలోని ఎస్టీ ఏరియాలో అభివృద్ధి పనులకు పంచాయతీ పాలకవర్గం గురువారం శ్రీకారం చుట్టింది. గడపగడపకు మన ప్రభుత్వ నిర్వహణ సమయంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక సమస్యల మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలు, పంచాయతీ నిధులు రూ.8 లక్షలతో పలుచోట్ల సీసీ రోడ్లను, అదేవిధంగా సీసీ డ్రెయినేజీల పనులకు సంబంధించి ప్రజా ప్రతినిధులు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధిక శాతం ఎస్సీ, ఎస్టీ ఏరియాలో అభివృద్ధి పనులను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ముప్పిడి విజయకుమారి తెలిపారు. చింతాలమ్మ గుడి వద్ద నుంచి లైబ్రరీ వరకు సీసీ డ్రెయినేజీ పనులు అమలు కావడానికి ముందుగా పూడికతీత పనులను పెద్ద ఎత్తున ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజు, టౌన్ కన్వీనర్ సంకుకొండ, ఎంపీటీసీ గంటా శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు మారిశెట్టి శ్రీనివాస్, పల్లంట్ల శ్రీనివాస్, ఘంటసాల సాయి, ఎస్‌కే బాజీ, చిటికెన నాగార్జున, ఎస్ఎస్ గణేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పర్రెడ్డిగూడెం రోడ్డు ఆక్రమణలను తొలగించాలి

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో పంగిడిగూడెం రోడ్డు పర్రెడ్డిగూడెం రోడ్డు ఆక్రమణలు తొలగించాలని ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి విస్సంపల్లి సిద్దు మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ అంగన్‌వాడీ స్కూలు, ఎలిమెంటరీ స్కూలు ఈ రోడ్డులోనే ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ రోడ్డు వెడల్పు 8 గజాలు ఉండాల్సి ఉండగా, ఆక్రమణలతో 5 గజాలు మాత్రమే ఉందన్నారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రమాదాల బారిన పడుతున్నారని, రోడ్డు ఆక్రమణలు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జుజ్జువరపు వాసు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

కామవరపుకోట: ఈ నెల 7న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.శ్రీదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అధ్యక్షతన, శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

యాళ్ల సాగర్‌బాబుకు అభినందనలు



సాగర్‌బాబును అభినందిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

జంగారెడ్డిగూడెం: ఇటీవల జరిగిన యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో ఐఆర్ఎస్ ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపికైన జంగారెడ్డిగూడెం మండలం జొన్నవారిగూడెంకు చెందిన యాళ్ళ సాగర్‌బాబును గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎలీజా దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలంటే మొక్కవోని దీక్ష, పట్టుదలతో, అవిశ్రాంతంగా కృషిచేయాల్సి ఉంటుందన్నారు. తాను ఐఆర్ఎస్ అధికారిగా పనిచేశానని, సివిల్స్ సాధించడానికి ఎంతటి శ్రమ అవసరమో తనకు తెలుసన్నారు. ఎటువంటి కోచింగ్ లేకుండా కేవలం స్వయంకృషితో సివిల్స్ సాధించడం గొప్ప విషయం అని, సాగర్‌బాబు సాధించిన విజయాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు, అలవాట్లకు గురై జీవితాన్ని నాశనం చేసుకోకుండా సాగర్‌బాబులా ప్రతిఒక్కరూ ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకుని విజయం సాధించాలన్నారు. సీఐ పి.రాజేష్, బోడా ఆనంద్, వెంప ఐజక్, డేవిడ్, వందనపు సూర్యప్రకాశరావు, పాడపాటి రమేష్ తదితరులు సాగర్‌బాబును అభినందించారు.